క్లుప్తంగా

మిత్రుడి కుటుంబానికి చేయూత


నగదు అందజేస్తున్న స్నేహితులు

తల్లాడ: మరణించిన మిత్రుడి కుటుంబానికి తోటి స్నేహితులు చేయూతనందించారు. మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో 1991–92 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ మిత్రుడు గుమ్మా కేశవరావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం బాధిత కుటుంబానికి రూ.51,500 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉల్లి ప్రభాకరరావు, మంచికంటి శ్రీనివాసరావు, దురిశాల బాబురావు, చిట్టెం నరసింహారావు, కంబాల హనుమంతురావు, దీవెల శ్రీను, వై.ప్రసాద్, దానయ్య, మరియన్న, నాగమణి, యలగందుల సురేష్, తూము వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద మృతిపై ఫిర్యాదు

ఎర్రుపాలెం: మండలంలోని విద్యానగర్ సమీపాన అదే గ్రామానికి చెందిన మునగాల నాగరాజు(25) ఇటీవల అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ మేరకు సోమవారం నాగరాజు భార్య తిరుపతమ్మ ఘటనపై విచారణ జరిపించాలని ఎస్సై రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... తన భర్త మృతిపై అనుమానం ఉందని, నాగరాజు మృతదేహం లభ్యమై 20 రోజుల దాటినా పోలీసులు కారణాలు వెల్లడించడం లేదని వాపోయింది. ఆమె వెంట తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, అంజమ్మ, సోదరి పుల్లమ్మ ఉన్నారు. ఈ విషయమై ఎస్సై రమేష్ మాట్లాడుతూ పోస్టుమార్టం నివేదిక వచ్చాక సమగ్ర విచారణ చేస్తామన్నారు.

ఫుడ్ పాయిజన్‌పై విచారణ చేపట్టాలి

కల్లూరురూరల్: కల్లూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో సోమవారం ఫుడ్‌పాయిజన్ వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆలిండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ అండ్ మీడియా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వినుకొండ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులపై ఘోర నిర్లక్ష్యానికి ఈ ఘటన నిదర్శనమని, వెంటనే విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.

నివాళి..

ఎర్రుపాలెం: మండలకేంద్రానికి చెందిన రిటైర్డ్ హెచ్‌ఎం, స్థానిక ఎస్‌జేకేఎం జూనియర్ కళాశాల గౌరవ ప్రిన్సిపాల్ జమలాపురపు గోపాలకిషన్‌రావు సోమవారం మృతి చెందగా పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రిటైర్డ్ హెచ్‌ఎం దండెం సత్యానారయణరెడ్డి, గుర్రాల విజయ, మొగిలి అప్పారావు, తదితరులు ఉన్నారు.

పరామర్శ..


పరామర్శిస్తున్న మంజుల

ఏన్కూరు: మండలంలో వైరా మాజీ ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ సతీమణి మంజుల సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా తిమ్మారావుపేట, ఏన్కూరు, రేపల్లెవాడ గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న నాయకులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బాదావత్ బాలాజీ, మేదరమెట్ల రాము, మల్లంపాటి మాధవరావు, తన్నీరు జ్యోతి, మాజీ జెడ్పీటీసీ బాదావతి బుజ్జి పాల్గొన్నారు.

సెమినార్‌ను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న గోపాలరావు

మధిర: బోడేపూడి వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం వీఎస్ సెంట్రల్ ఫంక్షన్ హాల్‌లో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లపై నిర్వహిస్తున్న సెమినార్‌ను జయప్రదం చేయాలని పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు అన్నారు. పార్టీ మధిర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

అనుబంధం లేక అసౌకర్యం

ఊసేలేని రెవెన్యూ డివిజన్ అనుబంధ కార్యాలయాలు

- తొమ్మిదేళ్లుగా ఎదురుచూపులు
- శిథిలావస్థకు చేరిన భవన నిర్మాణాలు


కల్లూరు ఆర్డీఓ కార్యాలయం

కల్లూరు: ఆర్డీఓ కార్యాలయం ఉంటే అన్ని శాఖలకు సంబంధించిన డివిజన్ కార్యాలయాలు ఏర్పాటై అన్ని పనులు సౌకర్యవంతంగా జరుగుతాయనే అనుకున్న ప్రజలకు నిరాశే మిగిలింది. ప్రస్తుతం రెవెన్యూ డివిజన్ స్థాయి నుంచి అప్‌గ్రేడ్ అయ్యి సబ్ కలెక్టర్ హోదా కల్లూరుకు వచ్చింది. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసి తొమ్మిదేళ్లు గడుస్తున్నా అనుబంధ కార్యాలయాలు రాక అసౌకర్యంగానే మిగిలింది. రాజకీయాలకతీతంగా సుమారు 50 రోజుల పాటు నాయకులు చేసిన పోరాట ఫలితంగా కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా పాల్వంచలో ఉన్న ఆర్డీఓ కార్యాలయాన్ని కల్లూరుకు 2016లో తరలించి ఇక్కడ ఆర్‌డీఓ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆర్‌డీఓ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నాటి మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు ఆర్‌డీఓ కార్యాలయానికి సంబంధించిన అన్ని అనుబంధ కార్యాలయాలు ఎన్‌ఎస్‌పీలోని ఖాళీ స్థలాల్లో భవనాలు నిర్మించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఆ హామీ నేటికి అలాగే మిగిలింది. అప్పటికే ఉన్న ఆర్‌డబ్ల్యూఎస్ డివిజన్ కార్యాలయాన్ని సత్తుపల్లికి, కొత్తగా మంజూరైన ట్రెజరీని వైరా తరలించారు. ఆర్‌డీఓ శకం ముగిసి సబ్ కలెక్టర్ హోదా వచ్చిన కల్లూరుకు ఇప్పటికైనా ఉన్నాతాధికారులు స్పందించి అన్ని అనుబంధ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పోరాటం చేసాం.. ఫలితం లేదు..



డివిజన్ కోసం 50 రోజులు పోరాటం చేసాం. 2016లో కల్లూరు డివిజన్ ఏర్పాటు చేసినా అనుబంధ కార్యాలయాలు ఏర్పాటు చేయలేదు. పలుమార్లు ప్రభుత్వాల దృష్టికి, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండాపోయింది. ఇప్పటికైనా కార్యాలయాలు ఏర్పాటు చేయాలి. – జాస్తి శ్రీనివాసరావు, డివిజన్ పోరాట జేఏసీ నాయకుడు, కల్లూరు

అన్ని శాఖలను తీసుకురావాలి..



ఆర్‌డీఓ కార్యాలయం అప్‌గ్రేడ్ అయి సబ్ కలెక్టర్ హోదా కల్లూరుకు వచ్చింది. ఇప్పటికైనా అనుబంధ కార్యాలయాల ఏర్పాటుపై అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి పెట్టాలి. తక్షణమే అన్ని కార్యాలయాలను తీసుకురావాలి.

– పెద్దబోయిన దుర్గాప్రసాద్, రెవెన్యూ డివిజన్ పోరాట నాయకుడు

నిలిచిపోయిన భవన నిర్మాణాలు


ఆగిపోయిన జలవనరుల భవన నిర్మాణం..

>>> డివిజన్ కార్యాలయానికి అనుబంధంగా కల్లూరు ఎన్‌ఎస్‌పీలో 2024లో అప్పటి బీఆర్‌ఎస్ మంత్రి హరీశ్‌రావు రూ. 2 కోట్ల అంచనాలతో జలవనరుల శాఖ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కానీ దాని నిర్మాణం ఆగిపోయింది. హెడ్ ఆఫ్ అకౌంట్ తేడా వల్ల నిర్మాణం నిలిచిపోయిందని జలవనరుల శాఖ అధికారులు పేర్కొంటున్నారు.


శిథిలావస్థకు చేరిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

>>> కల్లూరు ఎన్‌ఎస్‌పీ వద్ద ఆరేళ్ల క్రితం రూ.70 లక్షల అంచనాలతో ఏసీపీ కార్యాలయం నిర్మాణం ప్రారంభించగా అసైన్డ్ భూమి తమకు ప్రభుత్వం పట్టా ఇచ్చిందని లబ్ధిదారులు కోర్టును ఆశ్రయించగా నిర్మాణంపై స్టే రావడంతో భవన నిర్మాణం నిలిచిపోయింది.

>>> రూ. 63 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, రూ. 1.80 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 5 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణాలు నిలిచిపోయాయి.


పిచ్చిమొక్కల చాటున ఏసీపీ భవన అవశేషాలు

>>> వీటితో పాటు ఫైర్‌స్టేషన్, ఎక్సైజ్, పశు సంవర్ధకశాఖ ఏడీ కార్యాలయం, ఎంవీఐ కార్యాలయం, సీటీఓ కార్యాలయం, కోర్టులు తదితర ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులోకి రావాల్సి ఉంది.

బదిలీ, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి


ధర్నా కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

కారేపల్లి: బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ని తక్షణమే విడుదల చేయాలని, జీహెచ్‌ఎం, ఎస్‌ఏ, పీఎస్‌హెచ్‌ఎం ఖాళీలను పదోన్నతులతో భర్తీ చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బాణోతు రాందాస్, టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పద్మ, టీజీటీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బన్సిలాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల పరిధిలోని కోమట్లగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రచారంలో వారు మాట్లాడుతూ.. రిటైర్డయిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేవీ కృష్ణారావు, మంగీలాల్, హరీష్, శ్రీనివాసరావు, బన్సిలాల్, ఈరునాయక్, రాములు, శారద, ప్రేమ్ సాగర్, జ్యోతి ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

బోనకల్: మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాకుల టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇళ్లను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యతగా నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, నాయకులు తోటపల్లి స్వామి, వేణు, శ్రీనివాసరావు, బండి వెంకటేశ్వర్లు, వెంకటి, అరుణ్, రాయల ప్రభావతి, రేఖ పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'కి తరలిన నాయకులు

తల్లాడ: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుచేయాలని కోరుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన చలోఢిల్లీ కార్యక్రమానికి సోమవారం మండలం నుంచి నాయకులు తరలివెళ్లారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, నాయకులు కటికి కిరణ్‌కుమార్, షేక్ జమాల్ ఉన్నారు.

మెప్మా ఉత్పత్తులను ఆదరించండి


స్టాల్‌ను ప్రారంభిస్తున్న కమిషనర్ కె.నర్సింహా

సత్తుపల్లిటౌన్: మెప్మా ఆధ్వర్యాన స్వయం సహాయ సంఘాల సభ్యులు తయారు చేసిన పిండి వంటల ఉత్పత్తులను అందరు ఆదరించాలని మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహా అన్నారు. సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మెప్మా ఆధ్వర్యాన మెప్మా ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాల స్టాల్‌ను ప్రారంభించారు. సీఓలు ప్రసాద్, నరేష్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ బాబురావు, సిబ్బంది ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి


ముదిగొండ: వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

ఏన్కూరు: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ప్రభుత్వ వైద్యాధికారి బి.రాములు కోరారు. మండలపరిధిలోని పైనంపల్లి తండలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి జ్వరం సోకిన వారి నుండి రక్త నమూనలను సేకరించారు. అనంతరం పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించి ఇంటింటికీ తిరిగి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. డివిజనల్ హెల్త్ అధికారి వేణుగోపాల్, భాస్కర్‌రెడ్డి, నిఖిల్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కేజీబీవీలో..

ముదిగొండ: మండలంలోని న్యూలక్ష్మీపురం కేజీబీవీలో సోమవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు, సిబ్బంది విధ్యార్థునులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి డాక్టర్ అరుణాదేవి మాట్లాడుతూ.. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ లత, పద్మావతి, ఏఎన్‌ఎం రత్నకుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బోనకల్: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ స్రవంతి అన్నారు. మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలో వైద్యసిబ్బంది సోమవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి సర్వే చేసి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణవేణి, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.


ఏన్కూరు: పైనంలోపల్లి తండాలో..


బోనకల్: గార్లపాడులో..

సీపీఎం నుంచి కాంగ్రెస్‌లో చేరిక


కాంగ్రెస్‌లో చేరిన వారితో దుర్గాప్రసాద్

ఖమ్మంమయూరిసెంటర్: మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం ఎడవల్లికి చెందిన 25కుటుంబాలు సోమవారం సీపీఎంకు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరాయి. ఈ సందర్భంగా ఖమ్మంలోని కాంగ్రెస్ కార్యాలయంలో వారికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరామని, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్ముతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్యాయ ధర్మానాయక్, కందిమల్ల వీరబాబు, దొంతగాని నాగరాజు, మట్టా రవీందర్‌రెడ్డి, చిమ్మసత్తి ఎల్లయ్య, అయినాల నరసింహరావు, హుస్సేన్ ఉన్నారు.

స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌కు విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

కొణిజర్ల: కొణిజర్ల మండలం అమ్మపాలెం పంచాయతీ పరిధిలోని మహాత్మా జ్యోతీ బాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాల (వైరా)కు చెందిన ఇద్దరు బాలురు హైదరాబాద్ పఠాన్ చెర్వులో గల స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (ఎస్‌ఓఈ)కి ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం పాఠశాలలో బాలురని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.నాగమణి, ఏటీపీ సీహెచ్ రంజిత్, డిప్యూటీ వార్డెన్ ఎం.నిర్మల, హెచ్‌ఎస్ తులసి, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎమ్మెల్యే రాగమయి పర్యటన

తల్లాడ: మండలంలో సోమవారం ఎమ్మెల్యే మట్టా రాగమయి పర్యటించారు. ఈ సందర్భంగా పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ మేరకు షటిల్ ఆడుతూ మృతిచెందిన తల్లాడకు చెందిన గుండ్ల రాకేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారిని, పలువురు మృతిచెందగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భాగం నీరజ, తూము వీరభద్రరావు, కృష్ణయ్య, గొడుగునూరి శ్రీనివాసరెడ్డి, బొడ్డు వెంకటేశ్వర్‌రావు, తుమ్మలపల్లి రమేష్, రత్తయ్య, జోసఫ్ పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డలకు వరం..

- ఘనంగా తల్లిపాల వారోత్సవాలు


సత్తుపల్లిటౌన్: చిన్నారికి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్: కాంగ్రెస్ హయాంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించటంతో పాటు ఆటపాటలు, ఆహ్లాదకర వాతావరణంలో చిన్నారులకు విద్యాబోధన అందించబడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. అయ్యగారిపేట సెక్టార్ ఆధ్వర్యాన సత్తుపల్లిలో సోమవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె పాల్గొని గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. చిన్నారులకు కేక్ కట్ చేసి తినిపించారు. అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు అందించిన దాతలను అభినందించారు. అనంతరం సత్తుపల్లి పట్టణంలో మున్సిపాలటీ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహ, సీడీపీఓ మెహరున్నీసా, సూపర్‌వైజర్ మహాలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సొసైటీ అధ్యక్షుడు చల్లగుండ్ల కృష్ణయ్య, నారాయణవరపు శ్రీనివాస్, నర్సింహారావు, ఎండి.కమల్‌పాషా, సుజలరాణి, రాంబాబు, నాగభూషణం ఉన్నారు.

కల్లూరురూరల్: మండలంలోని చంద్రుపట్ల సెక్టార్ పరిధిలోని రఘునాథగూడెం పంచాయతీలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక సీమంతం నిర్వహించారు. అనంతరం కల్లూరు ఐసీడీఎస్ సీడీపీఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ... తల్లిపాలు బిడ్డకు ప్రకృతి ఇచ్చిన వరమని శిశువు పుట్టిన గంటలోపే తల్లిపాలు బిడ్డకు పట్టించాలన్నారు. బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుజాత, పంచాయతీ కార్యదర్శి, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు రేవతి, ప్రియాంక పాల్గొన్నారు.

కారేపల్లి: మండల పరిధిలోని సామ్యతండాలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి, తల్లిపాల ప్రయోజనాలను అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మాలతి కుమారి, హెచ్‌ఎం కె.శివ, టీచర్ ప్రేమలత, కవిత ఉన్నారు.


కల్లూరురూరల్: బాలింతలకు అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ నిర్మల జ్యోతి


కారేపల్లి: సామ్యతండాలో ర్యాలీ..

ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలి


విజ్ఞానయాత్రలో పాల్గొన్న రైతులు, వ్యవసాయ అధికారులు

చింతకాని/బోనకల్: ఆయిల్‌పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని మధిర ఏడీఏ విజయ్ చంద్ర అన్నారు. మధిర డివిజన్ పరిధిలోని చింతకాని, బోనకల్ మండలాల రైతులకు ఆయిల్ పామ్ సాగుపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సత్తుపల్లి మండలం బేతుపల్లిలో సోమవారం రైతు విజ్ఞాన యాత్రను నిర్వహించారు. ఆయిల్‌పామ్ సాగులో అనుభవజ్ఞులైన రైతులతో యాజమాన్య పద్ధతులు, ప్రయోజనాలను వివరించారు. ఆయిల్ పాంలో అంతర పంటలుగా వక్క, మిరియాలు, కోకో వంటి పంటల సాగు ద్వారా పొందే ఆదాయాన్ని వివరించారు. అనంతరం దమ్మపేట మండలం అప్పారావుపేటలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించి ముడి పామాయిల్ ఉత్పత్తి విధానం, ఆయిల్ దిగుబడి గురించి రైతులకు వివరించారు. యాత్రకు వచ్చిన రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టడంతో వచ్చే ప్రయోజనాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నట్లు ఏడీఏ తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకాని, బోనకల్ ఏఓలు మానస, వినయ్‌కుమార్, మధిర ఉద్యానవన అధికారి విష్ణు, వ్యవసాయ విస్తర్ణాధికారులు రజిత, త్రివేణి, హరికృష్ణ, నాగసాయి, రాము, తేజ, కార్తీక్, కల్యాణి, అయేషా ఫాతిమా, తాహియా నౌషీన్, ఆయిల్‌పామ్ ఏరియా అధికారి నరేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కార్గో సెంటర్ ప్రారంభం


పూజలు చేస్తున్న డీఎం శంకరరావు తదితరులు

వైరా: వైరాలోని యూనియన్ బ్యాంకు ఎదురుగా గ్రంధి ప్రవీణ్ నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి కార్గో సెంటర్‌ను సోమవారం ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ శంకర్‌రావు, వైరా మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, కార్గో అధికారులు వర్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం శంకర్‌రావు మాట్లాడుతూ... కార్గో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి కట్ల రంగారావు, ఆర్‌బీసీ మాజీ కన్వీనర్ మిట్టపల్లినాగి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, బోళ్ల గంగారావు, మచ్చా రామారావు, అనుమోలు శ్రీనివాసరావు, మిట్టపల్లి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయికులు

ఎర్రుపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మందడపు ప్రభాకర్ డిమాండ్ చేశారు. సోమవారం ఈమేరకు తహసీల్దార్ ఎం.ఉషాశారదకు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాల ఎంపికలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల రాజకీయ జోక్యం పెరిగిందని, పథకాలు అర్హులైన పేదలకు దక్కకుండా ప్రభుత్వానికి మచ్చ తెస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, పెసరమల్లి ఇమెలమ్మ, గామాసు జోగయ్య, నాగులవంచ వెంకట్రామయ్య, కూడలి నాగేశ్వరరావు, తాళ్లూరు వెంకటనారాయణ, దూదిగం బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని వెంగళరావునగర్‌లో ముత్యాలమ్మతల్లి అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారిని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి అన్నదానాన్ని ప్రారంభించారు. గురుబ్రహ్మాచార్యులు, లక్ష్మీ, హనుమంతురావు, రవి, ముత్యాలరావు, భాస్కర్‌రావు ఉన్నారు.

లక్ష్యం దిశగా ముందుకు సాగాలి


బ్యాగులు పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్

మధిర: విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా ముందుకు సాగాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎస్ఎన్ శాస్త్రిరి అన్నారు. మండల పరిధిలోని సిరపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు కాళ్ల ఫౌండేషన్ అందజేసిన యూనిఫాం, బ్యాగులను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధినేత కాళ్ల పాపారావు, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ అధ్యక్షుడు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, అధ్యాపకులు విజయలక్ష్మీ, పద్మలత, పద్మ, శ్రీనివాసరావు, పవన్ రాజు, ఫిర్దోజ్, అరుణ, సత్యంబాబు, లక్ష్మీ, శ్రీను, ఉపేందర్, నవీన్, నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవాలి

సత్తుపల్లిరూరల్: ప్రతీ ఒక్కరు దైవభక్తి, ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవాలని స్వామి తత్పదానంద మహారాజ్ అన్నారు. సత్తుపల్లిలోని స్వామి వివేకానంద విగ్రహానికి హైద్రాబాద్ రామకృష్ణ మఠం స్వామిజీ స్వామి తత్పదానంద మహారాజ్ సందర్శించి నివాళులర్పించారు. హ్యూమన్ ఎక్స్‌లెన్స్ భవనాన్ని పరిశీలించారు. శ్రీరామకృష్ణ, సూర్యప్రకాష్, పవన్, కేవీస్పీ రాయ్, శ్రీనివాసరావు, యోగా అప్పారావు, వాసు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న స్వామి తత్పదానంద